చదువుతూ...పోరాడు..!

కాకినాడలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల్లో తిరుపతి జిల్లా ప్రతినిధుల చర్చలు

అరెస్టుల పర్వంలో సృహ కోల్పోయిన అంగన్‌వాడీ

ముట్టడి సక్సెస్..!

మండుటెండలో రోడ్లపైనే... ఎంఎల్ఎ, మంత్రుల ఇళ్లు ముట్టడి

గూడూరులో ఎంఎల్ఎ ఇంటి ముందు

పుత్తూరు, పిచ్చాటూరుల్లో అరెస్టుల పర్వం

– పుత్తూరు టౌన్‌లో తహశీల్దార్ కార్యాలయం వద్ద దీక్ష కొనసాగించారు. మంత్రి ఆర్‌కె రోజా ఇంటిని ముట్టడించేందుకు సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు మునికుమారి, విజయకుమారి, ధనమ్మ, లలిత బయల్దేరడంతో పోలీసులు బలవంతంగా వారిని అరెస్టు చేశారు. దీంతో పోలీసుల వాహనం వెళ్లనీకుండా మిగిలిన అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సిఐ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త కళ్ళు తిరిగి పడిపోవడంతో ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. అరెస్టయిన అంగన్‌వాడీలను విడుదల చేయడంతో తిరిగి దీక్ష కొనసాగించారు. వెంకటేష్ మాట్లాడుతూ చర్చల సందర్భంగా సంక్రాంతి తరువాత చర్చిస్తామని, ప్రభుత్వాన్ని చూసుకుంటామని బెదిరించడం తగదన్నారు. ఇలాంటి బెదిరింపులకు అంగన్‌వాడీలు అస్సలు భయపడరన్నారు. హామీ నిలబెట్టుకోకపోతే గత సిఎంలకు పట్టిన గతే జగన్మోహన్‌రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేలా సిఎం జగన్ [illegible] డిమాండ్ చేశారు.

– పిచ్చాటూరులో శిశు సంక్షేమ భవనం నుంచి రెండు మినీ బస్సుల్లో ఎంఎల్ఎ ఇంటిని ముట్టడించేందుకు బయల్దేరిన అంగన్‌వాడీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అంగన్‌వాడీలు స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డుపై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామచంద్రారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంద్రాణి, దుర్గ, సభియా, వాణిశ్రీ పాల్గొన్నారు.

మండల సమావేశంలో నిలదీసిన సిపిఎం ఎంపిటిసి

– రేణిగుంట మండల సమావేశంలో అంగన్‌వాడీల సమస్యలపై సిపిఎం మూడో సెగ్మెంట్ ఎంపిటిసి రాజేశ్వరి నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం బుధవారం జరిగింది. పంచాయతీ పరిధిలో నీళు పది రోజులుగా రావడం లేదన్నారు. ఎంపిపి హరిప్రసాద్, పిఆర్‌డిఇ రత్నమ్మ స్పందిస్తూ నాలుగు రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. అంగన్‌వాడీలు 16 రోజులుగా సమ్మెచేస్తున్నా పట్టించుకోవడంలేదని, రేణిగుంట పేదలకు జగనన్న పట్టాలిచ్చి ఇంటిస్థలాలు చూపకపోవడం సిగ్గుచేటన్నారు.

– సూళ్లూరుపేటలో షార్ వై జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. కోటలో అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం నుండి కోట గాంధీ బొమ్మ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. మండల అధ్యక్షురాలు పద్మలీలమ్మ, సరోజినీ, రాధ నాయకత్వం వహించారు.

– నాయుడుపేటలో అంగన్‌వాడీ కార్యకర్తలకు మున్సిపల్ కార్మికులు సంపూర్ణ మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి శివకవి ముకుందా మాట్లాడుతూ రెండు వారాలుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చూస్తుంటే పైశాచిక తుగ్లక్ పాలనకు నిదర్శనమన్నారు. సిఐటియు నాయకులు చాపల వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ నెలవల శ్యామలమ్మ, మేరి,మున్సిపల్ నాయకులు మైలారి సీనయ్య, నెలవల మస్తానయ్య, ఆరావళి పాల్గొన్నారు.

రోడ్డుపైనే మండుటెండలో నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో అంగన్‌వాడీలు సమ్మెను తీవ్రతరం చేశారు. బుధవారం 16వ రోజు ఎంఎల్ఎ, మంత్రుల ఇళ్లను ముట్టడించారు. తమ గోడు పట్టించుకుని వేతనాలు పెంచాలని నినాదాలు చేశారు. రెండు వారాలుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరించడమే గాకుండా, అంగన్‌వాడీలను కించపరిచేలా మాట్లాడుతోందని మండిపడ్డారు. పిచ్చాటూరులో శిశు సంక్షేమ భవనం నుంచి మినీ వ్యానుల్లో వెళుతున్న అంగన్‌వాడీలను పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. తిరుపతిలో ఎంఎల్ఎ ఇంటిని ముట్టడించగా మధ్యాహ్నం ఇంటికి వచ్చిన భూమన కరుణాకర్‌రెడ్డి తాను ఉద్యమాల నుంచి వచ్చిన వ్యక్తినని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

పిచ్చాటూరులో పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా

ప్రజాప్రతినిధుల ఇళ్ల ముందే కొనసాగిన సమ్మె

– గూడూరు టౌన్‌లో సొసైటీ ప్రాంతంలో ఉన్న ఎంఎల్ఎ వరప్రసాద్‌రావు ఇంటిని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో ముట్టడించారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో ఎంఎల్ఎ పిఎకు అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు.. 'భగభగ మండే సూరీడును చూడు.. అంగన్‌వాడీ సత్తా చూడు' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఇంద్రావతి, సిఐటియు నాయకులు సురేష్, బివి రమణయ్య, ప్రసాద్, రమణయ్య పాల్గొన్నారు.

– నారాయణవనంలో ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం ఇంటి వద్ద నినాదాలు చేశారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు జనార్ధన్, మహేష్, అంగన్‌వాడీ నాయకులు రాజేశ్వరి, ఇంద్రాణి, సుదర్శన, మంజుల పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల ప్రచారానికి పెడుతున్న ఖర్చులో కొంత కేటాయించినా తమ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

– శ్రీకాళహస్తిలో ఎంఎల్ఎ కార్యాలయాన్ని ముట్టడించారు. ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య మద్దతు తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ కుమార్తె పవిత్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, గురవయ్య, గంధం మణి, రేవతి, ఐఎఫ్‌టియు సాయకులు భారతి, కల్పన, శోభ, స్వర్ణ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో...

తిరుపతిలో...

– తిరుపతి టౌన్‌లో ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు. ఎంఎల్ఎ వచ్చే వరకూ తాము అక్కడనుంచి లేచేది లేదని ఖరాఖండిగా మండుటెండలోనే కూర్చున్నారు. ఒంటిగంటకు కరుణాకర్‌రెడ్డి ఇంటికి రావడంతో అంగన్‌వాడీలు ఆయనను చుట్టుముట్టారు. 16 రోజులుగా వీధుల్లో పోరాడుతుంటే కనీస స్పందన లేదని, ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు తగిన గుణపాఠం చెప్పారని మండిపడ్డారు. కరుణాకర్‌రెడ్డిస్పందిస్తూ తానూ ప్రజా పోరాటాల నుంచి వచ్చిన వ్యక్తినని, కష్టజీవుల కోసం పాటు పడుతున్నానని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సిఐటియు నేతలు టి.సుబ్రమణ్యం, కె.వేణుగోపాల్, బుజ్జి, అంగన్‌వాడీ నాయకులు నాగరాజు, అమ్మ, అరుణ, గోమతి, ఎల్లమ్మ, జయశ్రీ పాల్గొన్నారు.

– చంద్రగిరిలో తుమ్మలగుంటలోని ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు. తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గోవింద నామాలతో వెంకటేశ్వర స్వామికి విన్నవించారు. ప్రార్ధనలు చేసి ఏసుప్రభువుకు తెలియజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి వాణీశ్రీ, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, సిఐటియు నాయకులు లక్ష్మి, ప్రియదర్శిని, నాగరాజమ్మ, విజయకుమారి పాల్గొన్నారు.

– అంగన్‌వాడీల సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళతానని నియోజకవర్గ ఇన్‌ఛార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన బంగ్లాను అంగన్‌వాడీలు బుధవారం ముట్టడించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వడ్డిపల్లిచెంగయ్య, అంగన్‌వాడీలు స్వరూపరాణి, మంజుల, మములబేగం, శ్రీదేవి పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

ఎస్వియు వీసీగా శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ నూతన ఉపకులపతిగా ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. డాక్టర్ వి.శ్రీకాంత్ రెడ్డి 1992లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా సైకాలజీ డిపార్ట్మెంట్లో చేరారు. తర్వాత అసోసియేషన్ ప్రొఫెసర్, ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. శ్రీ వెంకటేశ్వర విద్యాలయానికి పిఆర్ఓగా బాధ్యతలు నిర్వహించారు .సైకాలజీ విభాగాధిపతిగా , బి ఓ యస్ ఛైర్మన్ గా పలు సంవత్సరాలు పనిచేశారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి డీన్ అకడమిక్ అఫైర్స్ గా విజయవంతంగా బాధ్యత నిర్వహించారు .ఆ తర్వాత శ్రీ వెంకటేశ్వర సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా ,ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 2021-2022 మధ్య ఎస్ వి యు రెక్టార్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 డిసెంబర్లో ఉద్యోగ విరమణ చేసిన వీరిని రాష్ట్ర ఉన్నత విద్యా రెగ్యులేటరీ మానిటరింగ్ కమీషన్ మెంబర్‌గా ఎంపిక చేసింది. ప్రస్తుతం అమరావతిలో ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న వారిని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది .శ్రీకాంత్ రెడ్డి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

విఆర్ఏ లకు పేస్కేల్ అమలు చేయాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వం వి.ఆర్.ఏలకు పే స్కేల్ అమలు చేయాలని యూనియన్ తిరుపతి జిల్లా కార్యదర్శి కొల్లపూడి సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.ఆర్. ఏ లు పేరుకు పార్ట్ టైం ఉద్యోగులు కాని రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారన్నారు. 2017 మార్చ్ 24 వ తేదిన ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి విజయవాడలోని అలంకార సెంటర్లో వి.ఆర్.ఏ.ల దీక్షా శిబిరంలోనికి వచ్చి అధికారంలోకి రాగానే వి.ఆర్.ఏ.ల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. వి.ఆర్.ఏ.లకు పే స్కేలు వర్తింపజేయాలని, తెలంగాణ రాష్ట్రం వలె) ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు.(వన్ టైం సెటిల్మెంట్ ద్వారా) ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయలను 2018 జూన్ నుండి వేతనంతో కూడిన డి.ఏ.గా తక్షణమే కొనసాగించాలన్నారు. రికవరీ చేసిన అమౌంటును వి.ఆర్.ఏ.ల ఖాతాలకు జమ చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వి.ఆర్.ఏ.లుగా రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు వి.ఆర్.ఏ.ల సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకంగా డ్యూటీలు చేయించ కూడదన్నారు.

నాయుడుపేటలో మున్సిపల్ కార్మికుల నిరసన

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

రెండో రోజూ కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి - యంత్రాంగం

మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారానికి రెండోరోజుకు చేరింది. వెంకటగిరిలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం జగన్మోహన్‌రెడ్డి తమను పర్మినెంట్ చేసి మాట నిలబెట్టుకోవాలని నినాదాలు చేశారు. మున్సిపల్ కార్మికులను కాకుండా ఇతర డిపార్టుమెంట్లలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ ఉద్యోగులుగా చేశారన్నారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. వీరికి అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు మంజుల, మండల అధ్యక్షురాలు వి.సుభాషిణి మద్దతు తెలిపారు. టి.సుబ్బయ్య, ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

– గూడూరు టౌన్‌లో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకొనసాగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పస్తులతో బతికేలా కార్మికులను నెట్టేశారన్నారు. ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ కార్మికులు ఆకలిదప్పులతో నిరసనలు తెలియజేస్తుంటే పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చి, వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. డిసిసి అధ్యక్షులు పంటా శ్రీనివాసులురెడ్డి, సర్వేపల్లి ఇన్‌ఛార్జి పూల చంద్రశేఖర్ మద్దతు ప్రకటించారు. సిఐటియు నాయకులు బివి రమణయ్య, సురేష్ పాల్గొన్నారు.

– సూళ్లూరుపేటలో మోకాళ్లపై నిరసన తెలిపి నినాదాలు చేశారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బి.పద్మనాభయ్య, సుంకర అల్లెయ్య, కె.లక్ష్మయ్య, పి.మనోహరం సంఘీభావం ప్రకటించారు.

– నాయుడుపేటలోనూ మోకాళ్లపై నిరసన తెలిపారు. యూనియన్ గౌరవాధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు, నాయకులు బాలచంగయ్య, శ్రీనివాసులు, నాగరాజు, రాము, వెంకటరత్నం, నెలవల మస్తానయ్య పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో కరెంట్, నీరు బంద్ చేస్తామని హెచ్చరించారు.

25 వేల పోస్టుల భర్తీ ఎప్పుడు? : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

డీ ఎ స్ సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని యువజన సంఘాలు డిమాండ్‌చేశాయి. 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని కోరుతూ బుధవారం ఆర్ట్స్ కళాశాల వద్ద ఐన్‌స్టీన్ విగ్రహం నుంచి జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ జయచంద్ర, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రవి నాయుడు, నిరుద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం నరేంద్ర, డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ ప్రశాంత్ హరిప్రసాద్ మాట్లాడుతూ 2018లో ముఖ్యమంత్రి పీఠము ఎక్కకముందు 25 వేల టీచర్ ఉద్యోగాలను మెగా డీఎస్సీ కింద ప్రకటిస్తామని జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని గుర్తు చేశారు. పోస్టులు భర్తీ చేయకపోగా రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలని నిర్ణయించడం తగదన్నారు.

పెండింగ్ బకాయిలు ఇవ్వాలని యుటిఎఫ్ ధర్నాలు

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

శ్రీకాళహస్తిలో...

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అన్ని తాలూకా కేంద్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి ధర్నా కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా యుటిఎఫ్ తడ,సూళ్లూరుపేట దొరవారిసత్రం మండల శాఖల ఆధ్వర్యంలో సూళ్లూరుపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఉద్యోగస్తులకు పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలు, సరండర్ లీవ్ బకాయిలు, పిఆర్సి బకాయిలు, జెడ్పిపిఎఫ్ క్లోసింగ్ బకాయిలు, లోన్ల బకాయిలు ఏపీ జి ఎల్ ఐ క్లోజింగ్ బకాయిలు, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు సుమారుగా 18 వేల కోట్లు పైగా ఆగిపోయి ఉన్నాయన్నారు. ఉద్యోగస్తులకు పెన్షనర్లకు ఒకటో తేదీన సకాలంలో జీతాలు చెల్లించడం లేదన్నారు.ఈ ప్రభుత్వము పాదయాత్రలో ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చక పోగా,వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి, దుర్మార్గమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పోరాటం ఇంతటితో ఆగక జనవరి 3న జిల్లా కేంద్రాల్లోనూ, జనవరి 9,10 తేదీల్లో రాష్ట్ర కేంద్రంలో ఉధతంగా జరుగుతుందని యుటిఎఫ్ తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులు కే.శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కావూరు ప్రభాకర్, మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.రామ్మూర్తి,సి.హెచ్ జనార్దన్, కేటి నవీన్ కుమార్, రాంబాబు, దిలీప్ కుమార్, హుస్సేన్ భాషా, ఓంకారం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. సిఐటియు నాయకులు బి.పద్మనాభయ్య, పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి జందెం వాసుదేవరావు, విజ్ఞాన వేదిక అధ్యక్షులు రాజేష్‌బాబు మద్దతు ప్రకటించారు.ఎంఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు.

– పుత్తూరు టౌన్‌లో పుత్తూరు ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నిరసన తెలిపి తహశీల్దార్ పరమేశ్వర స్వామికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి, దాసరి మునెయ్య పాల్గొన్నారు. – గూడూరు, నాయుడుపేట, శ్రీకాళహస్తిల్లోనూ నిరసనలు జరిగాయి.

తిరుపతిలో డైరీ ఆవిష్కరించిన డిఇఒ, యుటిఎఫ్ జిల్లా నాయకత్వం

అత్యున్నత ఫలితాలకు కృషి చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దష్టిలో ఉంచుకొని, పాఠశాల విద్యలో విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కషి చేయాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ కోరారు. స్థానిక కలెక్టరేట్ లోని డీఈవో కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్ను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులను స్వాగతిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు తీసుకెళ్లి విద్యార్థులు సర్వతో ముఖాభివద్ధి సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కషి చేయాలని కోరారు. యూటీయఫ్ కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థుల కోసం అతి తక్కువ ఖర్చుతో మోడల్ పేపర్లను రూపొందించి విరివిగా పంపిణీ చేస్తోందని, ఆ మోడల్ పేపర్లు విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని ప్రశంసించారు. యూటీయఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి జె రాజశేఖర్, కె ముత్యాల రెడ్డి పాల్గొన్నారు

టిటిడి ఇళ్ల ప్రొసీడింగ్స్‌పై జగన్ బొమ్మ దేనికి : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు అందిస్తున్న ఇంటి స్థలాల ప్రొసీడింగ్స్‌పై ఒకవైపున టిటిడి ఎంబ్లంతో కూడిన వెంకటేశ్వర స్వామి బొమ్మ, మరోవైపున జగన్మోహన్ రెడ్డి బొమ్మను పెట్టి ప్రొసీడింగ్స్ ఇవ్వడం అభ్యంతరకరమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. టీటీడీ ఉద్యోగులకు ఇచ్చే ఇళ్ల స్థలాల ప్రొసీడింగ్స్ లోను రాజకీయ పార్టీ నేతల బొమ్మలను ప్రచురించడం తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో ఇదే మొదటిసారి అని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రచార పిచ్చికి ఇది పరాకాష్టగా ఆయన అభివర్ణించారు. ఇప్పటివరకు సైన్ బోర్డులు, వైఎస్ఆర్ కిట్లు, జగనన్న విద్యా దీవెన, జగనన్న పథకాలకు తన ఫోటోను తగిలించి సంబరపడిపోతున్న ముఖ్యమంత్రి ఆఖరుకు తిరుమల వెంకటేశ్వర స్వామితో సమానంగా తన ఫోటోను ముద్రించి ఇవ్వడం భక్తుల మనోభావాలతో చెలగాట మాడటమేనని ఆయన అన్నారు. తక్షణం ప్రొసీడింగ్స్ పై ఫోటోలను తీసి వేయాలని టిటిడి యాజమాన్యానికి ఆయన సూచించారు.



TIRUMALA TIRUPATI DEVASTHANAMS
TIRUPATI, ANDHRA PRADESH.
Roc.No.TTD-24021(80)/2/2021 WO-SEC
Office of the Executive Officer,
T.T. Devasthanams, Tirupati.
Date.28-12-2023
"PROCEEDINGS"

హెల్త్ టెండర్‌లో 'వయస్సు' నిబంధన తొలగించండి

టిటిడి ఇంజనీర్‌కు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ఆదేశం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



టిటిడి హెల్త్ టెండర్‌లో వయస్సు నిబంధన తొలగించి, ఏ ఒక్క కార్మికుడ్ని తొలగించకుండా చర్యలు తీసుకోవాలని టిటిడి చీఫ్ ఇంజనీర్‌కు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆదేశించారు. టిటిడి హెల్త్ టెండర్లో 45 సంవత్సరాలు పైబడిన కార్మికలను విధుల్లోకి తీసుకోకూడదని కొత్తగా పెట్టిన నిబంధనను తొలగించాలని, పనిచేస్తున్న కార్మికులను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో టిటిడి బోర్డు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. టిటిడి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ టీటీడీ హెల్త్ విభాగంలో పిలిచిన టెండర్లలో 45 సంవత్సరాలు పైబడిన కార్మికులను విధుల్లోకి తీసుకోకూడదని, అలాగే 75 శాతం మంది మగవారిని, 25 శాతం మంది మహిళలను తీసుకోవాలని కొత్త నిబంధనలు పెట్టారని,కాంట్రాక్టర్లు కొత్త నిబంధనలను పాటిస్తే హెల్త్ విభాగంలోనూ, ఎఫ్ఎంఎస్ విభాగంలోనూ పనిచేస్తున్న దాదాపు 3వేల మంది కార్మికులను తొలగిస్తారని అన్నారు. ఏళ్ల తరబడి పని చేస్తున్న కార్మికులను తొలగించాలనుకోవడం మంచిది కాదని తెలిపారు. కొత్త నిబంధనలను తొలగించి, పనిచేస్తున్న కార్మికులను యధావిధిగా కొనసాగించాలని టిటిడి ఛైర్మన్‌ను కోరారు. టిటిడి ఛైర్మన్ స్పందిస్తూ కొత్త నిబంధనలు పెట్టిన విషయం తనకు తెలియదని అన్నారు. వెంటనే టీటీడీ చీఫ్ ఇంజనీర్‌ను పిలిపించి, సిఐటియు నేతలు ఇచ్చిన వినతి పత్రాన్ని చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావుకి ఇచ్చి ఏ ఒక్క కార్మికుడిని తొలగించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించాడు వినతిపత్రం సమర్పించిన వారిలో సిఐటియు నగర ప్రధానకార్యదర్శి కె.వేణుగోపాల్, నాయకురాలు పి.బుజ్జి ఉన్నారు.

ప్రతి కుటుంబం బాగుండాలన్నదే లక్ష్యం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

2047 నాటికి దేశంలోని 30 లక్షల కుటుంబాలు, 140 కోట్ల జనాభా బాగుండలని, ప్రపంచ దేశాల్లో ముందువరుసలో వుండాలన్నదే భారత ప్రధాని ఆశయమని అడిషనల్ సెక్రెటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీయూష్ కుమార్ అన్నారు. తిరుపతి జీవకోన సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పీయూష్ కుమార్ ముఖ్య అతిధిగా, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అతిధిలుగా పాల్గొన్నారు. ముందుగా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పై ఎగ్జిబిషన్ స్టాల్స్ సందర్శించగా, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను అతిథులతో, సభకు వచ్చిన ప్రజలతో కమిషనర్ హరిత ఐఏఎస్ చేయించారు. పీయూష్ కుమార్ మాట్లాడుతూ అర్హతగల ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా చేపట్టామని అన్నారు. కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లాలో గత 25 నవంబరు 2023న ప్రారంభించి జిల్లాలోని 373 గ్రామపంచాయతీలు, తిరుపతి పట్టణములోని 21 డివిజన్ల యందు ఇప్పటి వరకు విజయవంతంగా నిర్వహించామని అన్నారు.

శ్రీవారి సేవలో పార్లమెంట్ ఎస్టిమేట్ కమిటీ

ప్రజాశక్తి - తిరుమల: శ్రీవారిని పార్లమెంట్ ఎస్టిమేట్ కమిటీ సభ్యులు దర్శించు కున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో కమిటీ చైర్మన్ సంజయ్ జైస్వాల్ 20 మంది కమిటీ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో కమిటీ సభ్యులకు వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం వెలుపల చైర్మన్ సంజయ్ జైస్వాల్ మాట్లాడుతూ కమిటీ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రసాద యోజన అమలు ఎలా జరుగుతుందో పరిశీలించడానికి తిరుమలకు వచ్చినని తెలిపారు. తిరుపతిలో ఉన్న ఇండియన్ క్యూలినరీ ఇన్స్టిట్యూట్ను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ ఇన్స్టిట్యూట్ మన

మాట్లాడుతున్న పార్లమెంటు ఎస్టిమేట్ కమిటీ చైర్మన్ సంజయ్ జైస్వాల్

దేశంలో వివిధ రాష్ట్రాల్లో లభ్యం అయ్యే ఆహారాలను ప్రపంచానికి పరిచయం చేయనున్నారు మన్నారు.

సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రభుత్వం చేయలేని పనిని.. ప్రతిపక్ష నేతగా బొజ్జల సుధీర్ రెడ్డి చేసి చూపించారు. మిచౌంగ్ తుపా ను కారణంగా శ్రీకాళహస్తి మండలం సూరావరిపల్లి-యార్లపూడి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం మరమ్మత్తు పనులు మరిచింది. దీంతో ప్రజలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన బుధవారం తన సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతు పనులు పూర్తి చేయించారు.

రంగినేని చెంచయ్య నాయుడు, తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మరమ్మతు పనులు జరిగాయి.

సౌత్ జోన్ ఇంటర్ వర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ (మహిళల) టోర్నమెంట్ శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యా లయంలో బుధవారం అట్టహాసంగా ప్రారంభ మైంది. ముఖ్య అతిథులుగా హాజరైన క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా ఈ టోర్నీని ప్రారంభించారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ (మహిళల) టోర్నమెంట్

సౌత్ జోన్ ఇంటర్ వర్సిటీ వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న మంత్రి రోజా

నిర్వహణకు మహిళా విశ్వ విద్యాలయం వేదికైంది. 31వ తేదీ వరకు జరిగే ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో దక్షిణ భారతదేశం నుండి 89 విశ్వవిద్యాలయాలు పాల్గొంటున్నాయి. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్లు , 1 కోచ్, 1 మేనేజర్, 1 అటెండరు ఉన్నారు. మొత్తం కలిసి 1,068 మంది ఆటగాళ్లు పాల్గొంటున్నారు. 267 మంది సభ్యులతో కలిసి ఉన్నారు. ఈ సందర్భంగా మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజని మాట్లా డుతూ ఈ టోర్నీలో భారీ సంఖ్య లో మహిళా క్రీడాకారిణిలు పాల్గొన్నారని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటే జిల్లా, రాష్ట్రం, దేశం అభి వృద్ధి లో ముందుంటుందన్నారు. ఈ టోర్నీలో క్రీడాకారిణిల ప్రతిభ చూపించడమే కాకుండా ఐక్యత, స్నేహాలు ఏర్పడు తాయన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందుకు నిదర్శనమే 'ఆడుదాం ఆంధ్ర' అన్నారు. ఈ టోర్నమెంట్ డీన్స్, విభాగాధిపతులు, టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు టోర్నమెంట్ కు హాజరయ్యారు.

శ్రీగంధం స్మగ్లర్లు అరెస్ట్

అటవీ అధికారులకు పట్టుబడిన శ్రీగంధం చెక్కలు

ప్రజాశక్తి -చిన్నగొట్టిగల్లు: భాకరాపేట చామల రేంజ్ అధికారి ఎమ్ దత్తాత్రేయ చిన్నగొట్టిగల్లు సమీపంలో ఆటోలో స్మగ్లర్లు శ్రీగంధం చెక్కలను తరలిస్తున్నట్లు సమాచారం అందిందని, తమ సిబ్బందిని అప్రమత్తం చేసి నిఘా వేశామని అటవీ పోలీసులు తెలిపారు. చాకచక్యంగా దేవర కొండకు చెందిన వక్కల సురేంద్ర, చింత గుంట గ్రామానికి చెందిన పిల్లల నరేంద్రలను పట్టుకున్నామని వారి నుండి 45 కేజీల బరువుగల రూ.1,35,000 విలువ చేసే శ్రీ గంధాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ దాడిలో ఆయనతో పాటు ఎఫ్ఎస్వో ఎస్ఆర్ తౌఫిక్ ఇస్లామ్, ఎఫ్బివోలు ఎమ్ సదాశివం, వై రాజేష్, డ్రైవర్ శంకర్, బేస్క్యాంపు ప్రొడక్షన్ వాచర్లు పాల్గొన్నారన్నారు.

బైండోవర్ పై అధికారం పోలీసులకు లేదు

మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

పజాశక్తి - గూడూరు రూరల్ : టిడిపి నాయకులను బైండోవర్ చేసుకునే అధికారం పోలీస్ అధికారులకు లేదని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు . రెండు రోజులుగా పోలీస్ శాఖ అధికారులు టిడిపి నాయకులను బైండోవర్ చేసు కుంటామని వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు . బుధవారం గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ పై నమ్మకంతో ఈ ప్రాంతంలోని టిడిపి నాయకులు 2010 లో సంతకాలు చేయడాన్ని ఆసరాగా తీసుకొని పోలీసు అధికారులు ప్రస్తుతం టిడిపి నాయకులను బైండోవర్ చేసుకునేందుకు ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు. బైండోవర్ చేసుకునే అధికారం పోలీసులకు లేదని కేవలం తహశీల్దారులకు మాత్రమే ఉందని తెలిపారు. మండల స్థాయిలో పోలీస్ అధికారులు టిడిపి మండల నాయకులకు ఫోన్ చేసి ప్రతి పంచాయతీ నుండి పది మందిని తీసుకువచ్చి బైండోవర్ చేయాలని నాయకులను వేధించడం అన్యాయ మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పేదరికం పోవాలంటే కాంగ్రెస్ రావాలి: గోపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ పేదరికం నుండి దేశ ప్రజలను బయటపడేసే శక్తి ఒక్క కాంగ్రెస్కి మాత్రమే ఉందని ఆ పార్టీ నగర అధ్యక్షులు గోపి అన్నారు. బుధవారం తిరుపతి నగర పరిధిలో 'మార్పు రావాలి కాంగ్రెస్ కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికార పీఠం ఎక్కిన నాటి నుండి నిరుద్యోగం పేదరికం పెరిగిపోయాయని, నేడు ఆంధ్రప్రదేశ్లోనూ ఇదే పరిస్థితి కొనసాగు తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, ప్రభాకర్, మల్లికార్జున, తేజోవతి, షేక్ జావేద్, సమీయుల్లా, నాగరాజ్, మునిశోభ, వెంకటేష్, భాగ్యరాజ్, రమేష్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి తరలింపు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఆర్టీసీ బస్టాండులో మతిస్థిమితం లేని వ్యక్తి బస్టాండ్లో వచ్చి వెళ్లే ప్రయాణికులను, విద్యార్థినులను అనేక రకాలుగా వేధించడంతో 'ప్రజాశక్తి' ఈ విషయాన్ని కానిస్టేబుల్ గణపతి నాయుడు దృష్టికి తీసుకెళ్లింది. సహకారంతో ఆ మతిస్థిమితం లేని వ్యక్తిని ఆటో ఎక్కించి శ్రీకాళహస్తికి తరలించారు. యువకులకు అక్కడ ఉన్న ప్రయాణికులు అభినందనలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం రామచంద్రాపురం యానాది కాలనీలో బుధవారం మృతి చెందిన వెంకటేశ్వర్లు కు టుంబానికి వైసీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గాది పాకుల కిరణ్ ఆర్థిక సాయం అందించారు. నిరుపేద అయిన వెంకటేశ్వర్లు అంత్యక్రియలకు కిరణ్ బీఎంఎస్సార్ దళం తరపున ఈ సాయాన్ని అందించారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవల స్ఫూర్తిగా తామీ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు కిరణ్ తెలిపారు.

ఎస్వీయూలో ఏపిఐసెట్-2023 స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా ఐసెట్ -2023(యంబి ఏ, ఎంసిఏ)కోర్సులలో చేరాలనుకున్న విద్యార్థులకు ఉన్నత విద్యామండలి మరో అవకాశం కల్పించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య మురళీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వీయూలోని వివిధ కళాశాలల్లో కొన్ని శాఖల్లో వున్న ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామన్నారు. ఖాళీలను వెబ్సెటులో చూడవచ్చుని, 28 నుండి 30వ తేదీల్లో ఐ సెట్ సర్టిఫికేషన్ వెరిఫికేషన్, స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయన్నారు. ఇప్పటి వరకు సీట్లు పొందని విద్యార్థులు డిఓఏ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయవచ్చని, ఐ సెట్లో ర్యాంకు పొందిన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని, ఫేజ్-2లలో ఐ సెట్ లో గతంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అనర్హులన్నారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన వారికి ఫీజు రీయింబర్స్ మెంట్ సౌకర్యం వర్తించదని, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

టిడిపి నాయకుడు రఘుపతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భానుప్రకాష్

టిడిపి నాయకుడు రఘుపతికి నివాళులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ 25వ వార్డు టిడిపి నాయకుడు వి డి రఘుపతి ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ బుధవారం పుత్తూరు నాయకులు విడి రఘుపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట టిడిపి పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, బిజీ ధనపాల్, డిఎస్ గణేష్, టిఎన్ఎస్ నగరి నియోజకవర్గ నాయకులు ఎం ఎన్ శ్రీరామ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, రఘుపతి తమ్ముడు బాబు, కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్వియూను సందర్శించిన ఎన్సిపియుఎల్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: న్యూఢిల్లీకి చెందిన నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రమోషన్ ఫర్ ఆఫ్ ఉర్దూ లాంగ్వేజ్ ఉర్దూ ప్రచార గ్రంథాలయ వాహనం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని బుధవారం సందర్శిం చింది. ఈ సందర్భంగా వర్సిటీకి చేరుకున్న ప్రచార వాహనాన్ని ఉర్దూ విభాగం అధిపతి డాక్టర్ నిషారహ్మద్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొంది స్తాయని, గ్రంథాలయాలు నిజమైన నేస్తాలని వెల్లడిం చారు. విద్యార్థులకు పుస్తకాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఊర్దూ బాస వికాసానికి కృషి చేస్తూ ఈ వాహనాన్ని ప్రారం భించడం అభినందనీయమన్నారు. ఈ వాహనాన్ని అన్ని రాష్ట్రాలకు సంచార గ్రంథాలయాలుగా పంపిస్తున్నందుకు కృతజ్ఞతలు

ఎస్వి యయూనివర్సిటీని సందర్శించిన ఉర్దూ సంచార గ్రంథాలయ వాహన సిబ్బంది

తెలిపారు. ఈ ఉర్దూ వాహనంలో వున్న ఉర్దూ చరిత్ర, విద్యా, సాహిత్య, సంస్కృతి, పరిశోధన గ్రంథాలను వేలాది మంది విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు సందర్శించి పుస్తకాలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆచార్యులు పాల్గొన్నారు.

ఎల్సిడిసి సర్వే పారదర్శకంగా నిర్వహించాలి: డిపిఎంఓ

ప్రజాశక్తి -దొరవారిసత్రం : కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన ఎల్ సిడిసి సర్వేను పారదర్శకంగా జరిగేలా చూడాలని డిస్టిక్ పారామెడికల్ ఆఫీసర్ డి అంకయ్య వైద్యాధికారులకు సూచించారు. బుధవారం ఆయన దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన హెల్త్ సూపరు వైజర్లకు పలు

ర్యాలీలో పాల్గొన్న జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ అంకయ్య

సూచనలు చేశారు. వ్యాధిగ్ర స్తులను గుర్తించడానికి ఆశ కార్యకర్తలు నిర్వహిస్తున్న గృహ సందర్శన సర్వే పారదర్శకంగా జరిగేలా చూడాలని తెలిపారు. ప్రతి ఆశా కార్యకర్త విధిగా ఇందులోని సభ్యుల శరీరంపై స్పర్శ లేని మచ్చలను పరిశీలించాలన్నారు. గృహ సందర్శనలో ఇంటి గోడపై సర్వే చేసినట్లు మార్కింగ్ చేయించాలని తెలిపారు. ఈనెల 27నుండి జనవరి 12వ తేదీ వరకు సర్వే చేయించాలని వైద్యులకు తెలిపారు. ప్రజా ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు చేస్తున్న సర్వేను పర్య వేక్షించి లోటుపాట్లను సరిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారులు వి చైతన్య, చంద్రకళ, సిహెచ్ ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, హెచ్ వి మైథిలి, హెల్త్ సూపరువైజరు పి కిరణ్, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, విజయ్ కుమార్, వెంకటయ్య, ఆశా కార్యకర్త అన్నపూర్ణ పాల్గొన్నారు.

అధికార పార్టీలో ఉన్నా లేనట్లే..

అధికారుల తీరుపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి- వెంకటగిరి రూరల్: ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలకు ఎంపీపీ సమాచారం లేకుండా అధికారులు ఇష్టాను సారంగా వ్యవహ రిస్తున్నారని తాము అధికార పార్టీలో వున్నా లేనట్లే అని వెంకటగిరి ఎంపిపి తమ్మి రెడ్డి తనుజా రెడ్డి అన్నారు. మండల కార్యాలయంలో బుధవారం వా రు విలేకరులతో మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్ర ' కార్యక్రమాల వివరాలు తమకు తెలపడం లేదని గ్రామ సర్పంచులకు జరుగుతున్న అమర్యాదను ప్రజా ప్రతినిధులుగా అధిష్టానానికి మీడియా ద్వారా తెలియ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

భూ రీసర్వే ను సద్వినియోగం చేసుకోవాలి: తహశీల్దారు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: ప్రభుత్వం అమలు చేస్తున్న భూ రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు గోపిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మినమల మూడిలో బుధవారం స్థానిక తహశీల్దారు గోపిరెడ్డి ఆధ్వర్యంలో రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రతి రైతు భూ రీసర్వే ను ఉపయోగించుకోవాలని సూచించారు. భూములను రీ సర్వే చేసి వారికి భూ హక్కును కల్పిస్తామని రైతులకు తెలిపారు. ఆ గ్రామంలోని 65 మంది రైతులు 46 ఎకరాల 5 సెంట్లు భూమిని సాదా బైనామా ద్వారా హక్కును పొంది ఉండగా ఆ రైతు పేర్లను గ్రామ సభలో బహిరంగంగా చదవగా ప్రతి ఒక్కరూ వాస్తవమే అంటూ ఆమోదించారు. ఈ 65 మంది

మాట్లాడుతున్న తహశీల్దారు గోపిరెడ్డి

రైతులకు వారికున్న సాదా బైనామా భూములకు భూమి హక్కును కల్పిస్తామని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచి బండి అరుణ, విఆర్ఓ వెంకటరత్నం పాల్గొన్నారు.

క్షురకులకు కనీసవేతన పెంపు నిర్ణయం హర్షణీయం: వంకిపురం పవన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో జీవితాలను నెట్టుకొస్తున్న టిటిడి కళ్యాణ కట్టలోని పీస్ రేట్ క్షురకులకు టిటిడి పాలకమండలి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయమని టీటీడీ కళ్యాణకట్ట నాయి బ్రాహ్మణ శాశ్వత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వంకిపురం పవన్ ఓ ప్రకటనలో అన్నారు. టిటిడి పాలకమండలి సమావేశంలో 20వేల వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ ప్రత్యేక మూడు శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలన్న నిర్ణయం తీసుకోవడంతో దాదాపు 850 కుటుం బాలకు మేలు జరిగిందన్నారు. తిరుమలలో అన్నమయ్య

జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు వేద నీ రాజనం తరహాలో నాద నీరాజనం పేరుతో వాయిద్య కళాకారు లు పాల్గొని వారి కలను ప్రతిబించేలా ఓ నిర్ణయం తీసుకోవాలని టిటిడి పాలకమండలి సభ్యులు సిద్ధవటం యానాదయ్య కోరడంతో, రానున్న రోజుల్లో నాదనీరాజనం కార్యక్రమం కూడా టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా టిటిడి పాలకమండలి ఛైర్మన్, సభ్యులు, టిటిడి ఈఓ ధర్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నారు.

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి - ఓజిలి : 'ఆడదాం ఆంధ్ర' క్రీడలను

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జడ్పిటిసి గుంట మడుగు రవీంద్ర రాజు

ఎంపీడీవో వి రజనీకాంత్ ఆధ్వర్యంలో అరేమేనిపాడు, కురుగొండ సచివాలయాల్లో జడ్పిటిసి గుంటమడుగు రవీందర్ రాజు , ఎంపీటీసీ గుంటమడుగు రఘురాం రాజు, సర్పంచి తిరుమల శెట్టి శ్రీలక్ష్మి, మాజీ సర్పంచి ఆరణి దిలీప్ కుమార్ రెడ్డి బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లోని ప్రతిభా వంతులైన క్రీడాకారులను 'ఆడుదాం ఆంధ్ర' ద్వారా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మోహన్ , పంచాయతీ కార్యదర్శులు రమేష్, మస్తానయ్య , సుకుమార్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : క్రీడాకారుల్లో దాగిన నైపుణ్యాలను వెలికి తీసి ప్రతిభను గుర్తించేందుకు 'ఆడుదాం ఆంధ్రా' క్రీడాపోటీలు నిర్వహిస్తు న్నామని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు తెలిపారు. గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను బుధవారం ఆయన పరిశీలించారు. క్రీడా

గూడూరులో క్రీడలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

కారులతో కలిసి క్రికెట్ ఆడి క్రీడా కారులను ప్రోత్స హించారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: పిచ్చాటూరు ఉన్నత పాఠశాలలో ' ఆడుదాం ఆంధ్ర' క్రీడాకార్యక్రమంలో భాగంగా వాలీబాల్ టోర్న మెంటును వైసిపి మండల కన్వీనర్ కె వి చలపతి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి బాస్కర్ నాయుడు, ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఉపాధ్యక్షులు వి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపిటిసి శోభన్ బాబు, బాబు రెడ్డి,సర్పంచ్ కిరణ్, ఎంఈఓ యుగంధర్ రాజు క్రీడాకారులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివయ్య

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు గ్రామ పంచాయతీలో సిమెంట్ రోడ్డు పనులు ఏర్పేడు సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. కమ్మ వీధిలోని వినాయక స్వామి ఆలయం వద్ద నుంచి ఓం నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వరకు సిమెంట్ రోడ్డు పనులను 11.5 లక్షల అంచనా వ్యయంతో 270 చదరపు మీటర్ల దూరంతో ఎంపీ గ్రాండ్ తో నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ రవితేజ,ఈ ఏ ఎస్ శివచంద్ర, స్థానికులు మురళి నాయుడు, వరదప్ప నాయుడు, చింతా మోహన్ యాదవ్ పాల్గొన్నారు.

నేటి నుంచి 'మీ ఇంటికి మీపులివర్తి నాని': టిడిపి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: నేటి నుంచి ప్రారంభం కానున్న 'మీ ఇంటికి మీ పులివర్తి' కార్యక్రమంలో చంద్రగిరి నియోజక వర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు వినిల్ బాబు పాల్గొంటారని టిడిపి మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి అన్నారు. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు దిగవూరు పంచాయతీలోని గాండ్లపల్లి, శాంతినగర్ ,నుంచి ప్రారంభమై పంచాయతీ పూర్తిగా ప్రతి పల్లెలోఈ కార్యక్రమం నిర్వహిస్తామని, మండల పరిధిలోని రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షు లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రంగు లేసినంత మాత్రాన వాటికన్ సిటీ అవుతుందా?: చిట్టిబాబు

పిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిని వేటికన్ సిటీగా తీర్చి దిద్దుతున్నామనిఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అనడం హాస్యా స్పదంగా ఉందని, తిరుపతిలోని గోడలకు రంగులేసినంత మాత్రా న వాటికన్ సిటీ అవు తుంద నుకోవడం అవివేకమని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు బుధవారం విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలు కురిపించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి నేడు హామీలను నమ్మకుని ఓట్లు వేసిన ప్రజలు, ఉద్యోగులు వారి సమస్యలపై రోడ్డెక్కి నిరసన చేపట్టే స్థాయికి చేరిందన్నారు. టిటిడి ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, కళ్యాణ కట్ట పీస్ రేట్ బార్బర్లకు వేతన పెంపు ఇవన్నీ శ్రీవారికి భక్తులు ఇచ్చిన కానుకలతో ఇచ్చేవారన్నారు. ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు, ఆశ వర్కర్లకు, మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచుతానని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని చెప్పి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోలేదన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

అజయ్కు నివాళులర్పిస్తున్న పులివర్తి నాని

చెన్నరాయప్పకు పుత్రవియోగం

నివాళులర్పించిన పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామ పంచా యతీ టిడిపి కమిటీ ప్రధాన కార్య దర్శి చెన్నరాయప్ప (చంద్ర) కుమారుడు అజయ్ గుండె పోటు తో బుదవారం మరణించారు. సమాచారం తెలుసుకున్న పులివర్తి నాని, టిడిపి నాయకులు అజయ్ మృతదేహానికి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మంగళం పరిధిలోని టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడితే జైలుకే: ఎస్ఐ

బిఎన్ కండ్రిగ ఎస్ఐ వెంకట నరసింహులు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: డిసెంబర్ 31వ తేదీ రాత్రి పూర్తి స్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని పట్టుబడితే జైలుకు వెళతారని, ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని బుచ్చినాయుడు కండ్రిక ఎస్ఐ వెంకట నరసింహం హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలు కంటే ముందు రోజు జరుపుకునే థర్టీ పస్టు నైట్ లో యువత తాగిన మైకంలో అత్యుత్సాహం ప్రదర్శించకుండా వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 31వ తేదీ న్యూ ఇయర్ వేడుకలు ముగిసే వరకు పూర్తి స్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, అందులో పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపైకి వచ్చి డ్రింక్ చేసే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.నూతన సంవత్సరం వేడుకల్లో ఎవరూ మండల కేంద్రంలోని వివిధ కాలనీలో వీధి దీపాలను ధ్వంసం చేయడం గానీ, ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ సంవత్సరం వేడుకల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పిచ్చాటూరు ఎస్ఐ వెంకటేశ్వర్లు

పిచ్చాటూరు: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుప కోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం ఎస్ఐ వెంకటేశ్వర్లు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని బైక్ రైడింగ్, త్రిబుల్ రైడింగ్ చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించడం, రాకపోకలకు అంతరాయం కలిగించడం, భారీ స్పీకర్లతో ప్రజలను ఇబ్బంది పెట్టడం, రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇలాంటి వాటిని అరి కట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచామన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టేలా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షిం చేది లేదన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతా వరణంలో, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించు కోవాలని సూచించారు. మండల ప్రజలకు ఎస్ఐ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సి పాల్టీ ఆనంబట్టు రోడ్డు లో 5వ తేదీ జరిగే ఖాదర్ వలి గ్రంధపు మహోత్స వానికి రావాలని కోరుతూ నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఆహ్వానించిన వాల్ పోస్టర్ను ఆవిష్క రింపజేశారు. చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మహమ్మద్ నబీ , ముస్లిం మైనారిటీ సోదరులు, స్టేట్ ఉపాధ్యక్షులు ఖాజా పీర్ నగరి నియోజకవర్గం అధ్యక్షులు రఫీ అహ్మద్, భాను ప్రకాష్ చేతుల మీదుగా వాల్ పోస్టర్ను విడుదల చేశారు. అందుకు. మహమ్మద్ ప్రవక్త ఆశీర్వాదానికి ఖచ్చితంగా వస్తా నని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ ఆర్గనైజ్ సెక్రెటరీ సర్దార్, పుత్తూరు టౌన్ ప్రసిడెంట్ ముహమ్మద్ రఫీ, హమీద్ బాషా , నగరి నియోజకవర్గం టిడిపి తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రెటరీ శంషు, ఇక్బాల్, జాబీర్ బాష, తురబ్ బాష, పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులకు ధృవపత్రాలు అందిస్తున్న ఎస్కెఆర్ కళాశాల ప్రిన్సిపాల్

వివిధ పోటీల్లో ఎస్కెఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు నెల్లూరులో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో. గూడూరు పట్టణానికి చెందిన ఎస్కెఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తామ కళాశాల విద్యార్థి సుప్రజ వ్యాస రచన పోటీలో ప్రథమ, వక్తృత్వ పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం సుప్రజకు నగదు, ధృవ పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వై శ్రీనివాసులు, అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

In The Court of Hon'ble Principal Distict Judge: Ananthapuram
O.E.P.No.183/2023, O.S.No. 208/2018
K.Dhananjaya . ..Petitioner/D.Hr
V/s
Smt K.Padma & 4 Others ...Respondents/J.Dr's
U/O 21 RULE 54 NOTICE TO J.Dr's
JDR1) Smt.K.Padma W/o Late K.Adinarayana
JDR2) K.Lakshmi Narayana S/o Late K.Adinarayana
JDR3) K.Hithishi S/o Late K.Adinarayana
JDR4) K.Chandra Sekhar
JDR5) K.Bujjamma W/o K.Chandra Sekhar
All are residing at D.No.5-69/17/2, Sri Krishna Nagar, 9th Cross, M.R.Palli, Tirupati Town & Dist.
పై దావా నందు 09.02.2022 తేదీన 3వ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి, తిరుపతివారు ఇచ్చి డిక్రీని వసూలు నిమిత్తం పై కోర్టులో మీపై షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలము జరిపి బాకీ వసూలు నిమిత్తము వేసియున్నారు. సదరు E.P. పై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనుట కు గాను తేది. **02.01.2024** వాయిదా వేసి యున్నారు. సదరు తేదీన పగలు 10.30 గం॥లకు నేరులో అయిననూ లేక వకీలు ద్వారా హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొన వచ్చును. లేనియెడల మీ పరోక్షముగా తీర్మాణించబడును.
By Order of the Court
వాయిదా తేది: 02.01.2024
ఆవుల పురుషోత్తం, అడ్వకేట్, తిరుపతి
పి.శరత్బాబు, అడ్వకేట్, అనంతపురం

In the Court of the Principal Junior Civil Judge : Gudur
E.P.No. 6 / 2023
O.S.No. 256/2020
Pannapalli Nagaraju @ Nagaraja Rao - DHR
Vs
Gonu Raghu Babu - JDR
Notice to JDR
Gonu Raghu Babu, S/o **Tirupal,** Occupation : Field Man, Office address : Fisheries Department, Naidupeta Town and Mandal, Tirupati Dt.
పై నెంబరున డిక్రీ హోల్డర్ మీ తాలూకు జీతమును జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21 రూల్ 48 నోటీసు నిమిత్తం **తే31-01-2024**ది కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వనం ప్రసాద్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, గూడూరు.